క్లుప్తంగా

చురుగ్గా కొత్తోట- కోమటితిప్ప రహదారి పనులు



రహదారి పనులను చేస్తున్న దృశ్యం

మొగల్తూరు: మండలంలోని కొత్తోట–కోమటితిప్ప రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొత్తోట, కోమటితిప్ప, సీటితిప్ప, జిల్లేడుతిప్ప గ్రామాలకు సంబంధించి రూ.9 కోట్లు మంజూరు కాగా ఎన్నికల కోడ్ రాకముందు రహదారి పనులకు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. నాలుగు గ్రామాలను కలుపుతూ సుమారు 17 కిలో మీటర్ల మేర చేపట్టిన రోడ్డు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే నీటితిప్ప, జిల్లేడుతిప్ప రహదారి పనులు దాదాపుగా పూర్తికాగా కొత్తోట, కోమటితిప్ప రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నాలుగు గ్రామాలకు సంబంధించి వేలాది ఎకరాల్లో చేపలు, రొయ్యల చెరువులున్నాయి. దీంతో నిత్యం వందలాది లారీలు, వివిధ వాహనాలు నాలుగు గ్రామాల మధ్య తిరుగుతూ ఉంటాయి. దీంతో రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా నిర్మించాలని గతంలోనే ఆదేశించడంతో అందుకు అనుగుణంగా పనులు చేస్తున్నారు.

కనకదుర్గమ్మకు టేకు ఊయల సమర్పణ

యలమంచిలి: అడవిపాలెం గ్రామ దేవత కనకదుర్గమ్మ అమ్మవారికి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త బొలిశెట్టి రావులియ్య కుటుంబ సభ్యులు బుధవారం రూ.25 వేలు విలువ చేసే టేకు ఊయల సమర్పించారు. రావులియ్య కుమార్తె శిరీష, సతీష్ దంపతులకు ద్వితీయ కుమారుడు రుద్రశ్రీ నందన్ జన్మించారు. గ్రామ దేవత కనకదుర్గమ్మ అమ్మవారికి సంతాన లక్ష్మీగా పేరుంది. ఈ నేపథ్యంలో అమ్మవారి గుడిలో పిల్లలను ఊయలలో వేసే సంప్రదాయాన్ని నెలకొల్పుతూ టేకు ఊయల సమర్పించి ముందుగా నందన్‌ను ఊయలలో వేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు సుదర్శనం శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించగా విజయవాడ నుంచి వచ్చి పండితులు శాంతి హోమం చేశారు.

వైభవంగా కామాక్షమ్మ జాతర



మేడపాడులో జాతర నిర్వహిస్తున్న దృశ్యం

యలమంచిలి: మేడపాడు గ్రామంలోని బాలం వారి పుంతలో ఉన్న కామాక్షమ్మ అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పులు, గరగల నృత్యాల నడుమ అమ్మవారి ఘటాలను గ్రామ వీధులలో ఊరేగించారు. అనంతరం ఆలయం వద్ద బాలం వీరరాఘవులు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడపాడు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో సుమారు మూడు వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు.

నాయకులకు, కార్యకర్తలకు గోపి కృతజ్ఞతలు



గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: మండుటెండను సైతం లెక్క చేయకుండా నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. బుధవారం నామినేషన్ వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్షేమ సారథి సీఎం జగన్‌పై ఉన్న అభిమానంతో నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారన్నారు. వారి అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

రామ్‌కిషోర్‌కు నియుక్తి ఆచార్య అవార్డు

భీమవరం: పట్టణంలోని డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ప్లేసిమెంట్ డైరెక్టర్ సీహెచ్ రామ్ కిషోర్‌కు ఎపిసిటిఇ భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్సు నియుక్తి ఆచార్య అవార్డ్‌ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షు, కార్యదర్శులు గోకరాజు వెంకటనర్సింహారాజు, గాదిరాజు సత్యానారాయణరాజు(బాబు) మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో రామ్‌కిషోర్ సేవలు ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు ఉద్యోగం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్పించటంలో కిషోర్ పట్టుదల, కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గుడాల గోపి నామినేషన్



పాలకొల్లులో నామినేషన్‌కు ర్యాలీగా తరలివెళ్తున్న గుడాల గోపి, గూడూరి ఉమాబాల



పూలపల్లి సెంటర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న గుడాల గోపి



యలమంచిలి మండలం నుంచి నామినేషన్ ర్యాలీకు వెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

- వేలాది సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు
- ప్రతి కూడలి వద్ద ఘన స్వాగతం పలికిన శ్రేణులు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) నామినేషన్ కార్యక్రమం బుధవారం కోలాహలంగా జరిగింది. పట్టణంలో ఊరేగింపు అనంతరం గుడాల శ్రీహరిగోపాలరావు మునిసిపల్ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ బీఎస్ నారాయణరెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అలాగే గుడాల సతీమణి మంగాదేవి రెండు సెట్లు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. ఉదయం 10.42 గంటలకు మూహూర్త సమయంలో సంతకాలు చేసి ఆర్‌ఓ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను అందజేశారు. గుడాల గోపి వెంట నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, నరసాపురం ఎంపీఅభ్యర్థి గూడూరి ఉమాభాల, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి, టీటీడీ బోర్డు డైరెక్టర్ మేకా శేషుబాబు, వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భారీ ర్యాలీ

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలతో పాలకొల్లు పట్టణం కిక్కిరిసిపోయింది. ఏ వీధిలో చూసినా కార్యకర్తలు జెండాలు చేత పట్టుకుని జై జగన్ అంటూ నినాదాలు చేశారు. మహిళలు హారతులు పట్టారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన ప్రజలు స్వచ్ఛందంగా గుడాల గోపి నామినేషన్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని పోడూరు, యలమంచిలి, పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా పూలపల్లి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల పూల మాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీ 9.05 నిమిషాలకు ప్రారంభమైంది. పాలకొల్లు రైల్వే గేటు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు కావలి శ్రీనివాస్, రావి నాగేశ్వరరావు గుడాల గోపికి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ వద్ద షేక్ వల్లీతో పాటు పలువురు ముస్లింలు గుడాల గోపికి శాలువా కప్పి ముస్లిం టోపి పెట్టి దీవించారు. గుత్తులవారితోటలో వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి కర్రా జయసరిత పూలమాలలతో సత్కరించి, హారతులు ఇచ్చారు. శ్రీదేశాలమ్మ వారిని గుడాల గోపి, ఉమాబాల దర్శించుకున్నారు. అనంతరం లాకు సెంటర్‌లో పలువురు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. గాంధీబొమ్మల సెంటర్‌లో గౌడ సంఘ నేత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ పెద్ద సంఖ్యలో మోపులు ధరించి కల్లు గీత కార్మికులు భారీ స్వాగతం పలికారు. అనంతరం కుబేరస్వామి ఆలయంలో ముహూర్త సమయం 10.48 నిమిషాలకు గుడాల గోపి, ఆయన సతీమణి గుడాల మంగతాయారు సంతకాలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వేద ఆశీర్వచనాలు పొందారు. జెడ్పీటీసీ సభ్యులు నడపన గోవింద రాజుల నాయుడు, గుంటూరు పెద్దిరాజు, నాయకులు చిట్టూరి ఏడుకొండలు, ముచ్చర్ల శ్రీరామ్, అడబాల వెంకటరమణ, పార్టీ పరిశీలకులు పాతపాటి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలిన శ్రేణులు

యలమంచిలి: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) నామినేషన్‌కు బుధవారం యలమంచిలి మండలం నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాలకొల్లు తరలి వెళ్లారు. వందలాది కార్లు,ఆటోలు, మోటార్ బైక్‌లపై వేల సంఖ్యలో కార్యకర్తలు రోడ్డెక్కడంతో పాలకొల్లు–దొడ్డిపట్ల, చించినాడ–నరసాపురం బైపాస్ రోడ్లు జనసంద్రమయ్యాయి. నామినేషన్ రోజునే విజయోత్సవ ర్యాలీ జరుగుతున్నంత హడావిడి కనిపించింది.

ఫ్యాన్ జోరు.. ప్రచార హోరు





18వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాదరాజు సతీమణి శారదావాణి, మోడి గ్రామంలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న ప్రసాదరాజు తనయుడు కృష్ణంరాజు

నరసాపురం: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి ముదునూరి ప్రసాదరాజును మరోసారి గెలిపించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి ఓటర్లను అభ్యర్థించారు. భర్త గెలుపు కోరుతూ నరసాపురం పట్టణంలో శారదావాణి ప్రచారం మండుటెండను సైతం లెక్కచేయకుండా సాగుతోంది. ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె పట్టణంలోని 18వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ హయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతీ కుటుంబానికి చేసిన మంచిని వివరించి, ముదునూరిని మరోసారి గెలిపించాలని కోరారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ నేతలు కామన బుజ్జి పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమం

మొగల్తూరు: కుల,మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు కుమారుడు శ్రీ కృష్ణంరాజు తెలిపారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని మోడి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఆయన జాతీయ రహదారికి సమీపంలో నిర్మించిన 35 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని దర్శించుకుని పూజలు జరిపారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో ఆయనకు ఎదురైన ఉపాధి కూలీలు తమ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న వంతెన సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కృష్ణంరాజు మాట్లాడుతూ తమ తండ్రి ప్రసాదరాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా నిదులు మంజూరు చేయించారని, పనులు ప్రారంభిచేందుకు శంకుస్థాపన చేశారని, అయితే ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించడం ఆలస్యమైందన్నారు. ఇప్పటికే రూ.28 కోట్లతో ముత్యాలపల్లి నుంచి మోడి గ్రామం మీదుగా పేరుపాలెం బీచ్ వరుకు రహదారి పనులు జరుగుతున్నాయని, త్వరలో వంతెన పనులు కూడా పారంభిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో మీ రెండు ఓట్లలో ఒక ఓటు అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కడలి మాణిక్యాలరావు, నాయకులు కడలి ఏసు, సాదనాల నాగరాజు, కొల్లాబత్తుల రవికుమార్, సాదనాలరాము, దాసరి శివాజీ, కోడెళ్ళి వెంకట్రావు, వేగి బాబి, పడవల శివన్నారాయణ, కడలి నర్సింహరావు,ఏడుకొండలు, రేవు రాంబాబు, రేవు నారాయణ మూర్తి, తిరుమని పెద్దిరాజు, కొల్లాటి రాంప్రసాద్, తన్నీడి గిరి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల స్టాండింగ్ కమిటీ సమావేశం



ఆచంటలో రాజకీయ పార్టీల స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్న ఆర్వో స్వామి నాయుడు

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటితే అనర్హులుగా ప్రకటిస్తామని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పర్యాటక శాఖ రీజనల్ కో ఆర్డినేటర్ వి స్వామి నాయుడు తెలిపారు. బుధవారం ఆచంటలోని కార్యాలయంలో రాజకీయ పార్టీలతో ఐదో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించి అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు, ఖాతా నిర్వహించే విధానాన్ని, అభ్యర్థి ఎన్నికల వ్యయాల అకౌంట్ సమర్పించడానికి గానూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో అవగాహన కల్పించారు. ఎన్నికల ఖర్చు కోసం ప్రతి అభ్యర్థీ విడిగా బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలన్నారు. నామినేషన్ పత్రాల దాఖలు చేసినప్పటి నుంచి ఎన్నికల ఖర్చుకు సంబంధించి, రిజిష్టర్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 86 మందిని హోమ్ ఓటింగ్‌కి గుర్తించామని హోమ్ ఓటింగ్ లిస్టును రాజకీయ పార్టీలకు అందిస్తామని, హోం ఓటింగ్ షెడ్యూల్ ప్రకారం రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లును నియమించుకోవాలని సూచించారు. మే 2 నుంచి ఓటింగ్ ఉంటుందన్నారు. ఏప్రిల్ 26 ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ స్క్రూటినీ ఉంటుందన్నారు. సమావేశానికి పార్టీల ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

సంక్షేమ పాలనే బాసట



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ముదునూరి



ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీరంగనాథరాజు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతుంది. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా అందించిన సంక్షేమ పాలనే బాసటగా ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. బుధవారం ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాదరాజు నరసాపురం మండలం సీతారామపురం గ్రామంలో ప్రచారం చేయగా, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పెనుమంట్ర మండలం సత్తారామేశ్వరంలో ప్రచారం చేశారు. – సాక్షి నెట్‌వర్క్

అభివృద్ధికి అండగా నిలవాలి



పెనుగొండలో శ్రీరంగనాథరాజుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న తనయుడు నరేష్ రాజు

పెనుగొండ: పెనుగొండలో జరిగిన అభివృద్ధి పనులు తమవల్లే జరిగాయంటూ టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు. బుధవారం పెనుగొండ చెరుకువాడలోని శేఖర్ రెడ్డి లేఅవుట్‌లోనూ, 17 వార్డులో శ్రీరంగనాథరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వంలో వాసవీ ఆలయంలో వాసవీ నివాస్ సత్రాన్ని కూల్చివేసి నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే, రూ.1.50కోట్లుతో వాసవీ నివాస్ సత్రం నిర్మించామని, కోడి పందేల దిబ్బలో మౌలిక సదుపాయాలు రూ.2కోట్లుతో కల్పించామని వివరించారు. రూ.80లక్షలతో నగరేశ్వర స్వామి కాలనీలో రహదారుల నిర్మాణాలు చేపట్టామన్నారు. అంతేగాకుండా, పలు బకనుయిన్లు, రహదారుల నిర్మాణాలు చేయడం చేశారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి అడ్డుపడుతూ, ఇప్పుడు మండల పరిషత్, ఎన్ఆర్ఈజీఎస్, జిల్లా పరిషత్, ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడితే సంఘాలను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు దిగజారి ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజలు మోసపోకుండా పూర్తి స్థాయి అభివృద్ధికి సహకరించిన సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఉప సర్పంచ్ ఆకిశెట్టి వరలక్ష్మీచంటి, పంచాయతీ సభ్యులు పిల్లి చాముండేశ్వరరావు, పూతినీడి శ్రీను,బళ్ల చిన్న, మానుకొండ సుశీల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు,గాజుల బులిపుల్లారావు, తానేటి రాంబాబు, యాళ్ల శ్రీను, సుంకర నాగబాబు, నాగిశెట్టి నరసింహరావు పాల్గొన్నారు.

టెక్నాలజీని మరింత చేరువ చేయాలి

భీమవరం: ఇంజినీరింగ్ విద్యార్థులు మల్టీ డిస్ప్లినరీ ప్రాజెక్టులు చేపట్టి భవిష్యత్తులో సమాజానికి టెక్నాలజీని మరింత చేరువ చేసే విధంగా పరిశోధనలు ఉండాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, ప్రిన్సిపల్ కేవీ మురళీకృష్ణంరాజు అన్నారు. బుధవారం కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులు నల్లమిల్లి శ్రీవల్లి, లంకపల్లి లలితా భవాని, పప్పుల జాహ్నవి, పడాల వీరమనోజ్, నల్ల శ్రీకర్ సాధారణ సైకిల్‌కు లితుమిని బ్యాటరీ సైకిల్ దొడ్డిపైన ఏర్పాటు చేసి బ్యాక్ వీల్‌కు మోటార్ ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైస్కిల్‌ను పరిశీలించారు. ఎలక్ట్రిక్ బైస్కిల్‌ను తయారు చేయడానికి కేవలం రూ.15 వేలు ఖర్చు అయిందని తెలిపారు.

టీడీపీకి ముచ్చెమటలు పట్టిస్తున్న శివ

ఉండి: మాజీ ఎమ్మెల్యే వీవీ శివరామరాజు టీడీపీకి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. గురువారం ఆయన టీడీపీ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 10:58 గంటలకు నామినేషన్ పత్రాలపై సంతకం చేసిన అనంతరం ఆయన స్వగ్రామం కాళ్ల మండలం కలవపూడి నుంచి భారీ ర్యాలీతో నామినేషన్‌కు వస్తున్నట్లు సమాచారం. నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున తన అభిమానులు, కార్యకర్తలతో నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలిసింది. గురువారం మధ్యాహ్నం రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ అందిస్తున్నారని నాయకులు తెలిపారు. రెండుసార్లు ఉండి టీడీపీ ఎమ్మెల్యేగా పనిచేసిన శివ గత సార్వత్రిక ఎన్నికల్లో నర్సాపురం ఎంపీగా పోటీ చేసి స్వల్పతేడాతో నాటి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి (రఘురామకృష్ణరాజు) చేతిలో ఓడిపోయారు. ఇప్పుడు తనకు టీడీపీ టిక్కెట్టు వస్తుందని చివరివరకు ఎదురు చూశారు. తనకు టిక్కెట్ ఇవ్వకపోవడమే కాకుండా వేరొకరికి టిక్కెట్ ఇస్తున్నట్లు చంద్రబాబు సమాచారం ఇవ్వకపోవడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు. తనకు కనీస మర్యాద ఇవ్వని చంద్రబాబుకు టీడీపీ రెబల్ అభ్యర్థిగా తన తఢాకా చూపిస్తానని భీష్మించారు. దీంతో ఆయన్ను బుజ్జగించేందుకు టీడీపీ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. తనకు జరిగిన అవమానంపై మండిపడుతున్న శివ టీడీపీకి తగిన బుద్ధి చెబుతానంటూ రెబల్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేస్తున్నట్లు సమాచారం.

కాపు కల్యాణ మండపాలను నిర్మించాం



సిద్ధాంతం బూరిగలంక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్సీ రవీంద్ర



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న మిద్దేవారి పాలెం కాలనీ వాసులు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో ఐదేళ్లలోనే పలు కాపు కమ్యూనిటీ భవన నిర్మాణాలు ప్రారంభించామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం రాత్రి సిద్ధాంతం బూరిగలంక, నక్కావారి పాలెం గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో పాల్గొన్నారు. పెనుగొండలో గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కాపుల కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేసి, మాజీ శాసన సభ్యుడు కూనపరెడ్డి వీర రాఘవేంద్రరావు(చినబాబు) భవనంగా నామధేయం చేశామన్నారు. అదేవిధంగా, ఆచంట, పెనుమంచిలి, పోడూరుల్లోనూ భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చెరుకువాడ లోనూ కాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి భరోసా ఇచ్చామన్నారు. గత ప్రభుత్వంలో ఏనాడూ పట్టించుకోలేదన్నారు. వైస్ ఎంపీపీ పదవిని సైతం కాపులకు కేటాయించడం జరిగిందన్నారు. సీఎం జగన్‌కు కాపులుఅండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్సీ వంక రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మిగతా పార్టీలకన్నా కాపులకు అధిక స్థానాలు కేటాయించామన్నారు. అంతేగాకుండా, నామినేటెడ్ పదవులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టరు కూనపరెడ్డి లక్ష్మయ్యనాయుడు(నానాజీ), గాజుల బులిపుల్లారావు, కూన సూర్య ప్రకాశ్, కంఠంశెట్టి నానీ, నక్కా కృష్ణ, నక్కా సూర్యనారాయణ, పుల్లయ్య, కొమ్మిరెడ్డి హిమదత్, సుంకర నాగబాబు, కాపిశెట్టి మణికంఠ, గంద్రోతు రాజేష్

మిద్దేవారిపాలెం వాసుల కృతజ్ఞతలు

నడిపూడి శివారు మిద్దేవారి పాలెంలో కల్వర్టు సమస్యను పరిష్కరించిన మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు ఆప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. మిద్దేవారి పాలెంలో కల్వర్టు కుంగిపోయి ఇబ్బందికరంగా మారడంతో సమస్యలను గతంలో మాజీ మంత్రిశ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకు వెళ్లడంతో సత్వరం స్పందించి పరిష్కరించారు. దీంతో బుధవారం తూర్పుపాలెంలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. కార్యక్రమంలో రొక్కాల విజయగాంధీ, రాపాక రాంబాబు, నేలపాటి తాతారావు, చిల్లి అబ్రహాం, పెరుమాళ్ల ప్రభుదాసు, చోడగిరి జాన ప్రసాద్, చిల్లా రామారావు, నేలపాటి మధుబాబు, రాపాక హరికృష్ణ, ఏలేటి విజయ్, చోడగిరి అజయ్‌బాబు, రాపాక భారతీ, నేలపటా పెద్దింట్లు, చోడగిరి ఎస్తేరు పాల్గొన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
MAHINDRA 475 DI
2013 MODEL AP16 TD 5951
Cell : 77806 27429
2nd Floor, Opp. Andhra Bank,
Chinnamiram, BHIMAVARAM.

డాక్యుమెంట్స్ పోయినవి

[illegible] నెం.370/2007 [illegible] సెల్ : 98865 85319 [illegible]

పి.శ్రీనివాస శివకుమార్
అడ్వకేట్, [illegible]

దేవదాయ ధర్మాదాయశాఖ

భూముల కౌలు హక్కునకు టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం అలమూరు గ్రామంలో గల శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలు మరియు భట్లమగుటూరు గ్రామంలో గల శ్రీ కేశవస్వామి వారి దేవస్థానం [illegible] క్రింది తెలిపిన విధముగా టెండరు కమ్ బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

వ.నెం	దేవస్థానం పేరు మరియు గ్రామం	భూమియున్న గ్రామం	రి.సర్వే నెం.	విస్తీర్ణం ఎ.సెంట్లు	ప్రథమ ధరావత్తు	కౌలుకాల పరిమితి	వేలం జరుగు ప్రాంతం తేది, సమయం
1	శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం అలమూరు	అలమూరు	182/2	2.83	3000/-	2024-25 నుండి 2026-27 వరకు (3సం.రం కాలము)	ది.06.05.2024 ఉదయం గం.9.30 లకు శ్రీ విశ్వేశ్వర వారి దేవస్థానం వద్ద.
		అలమూరు	171/12 171/3	0.38 0.18 0.56	3000/-		
		అలమూరు అలమూరు	38 255/2 255/3 256	3.62 0.85 0.83 3.25 5.63	3000/- 3000/-		
		అలమూరు	288/2	0.81	3000/-		
		భట్లమగుటూరు	30	4.91	3000/-		
2	శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అలమూరు	అలమూరు	155/9	0.49	3000/-	2024-25 నుండి 2026-27 వరకు (3సం.రం కాలము)	ది.06.05.2024 ఉదయం గం.11.00 లకు శ్రీ సీతారామచంద్ర వారి దేవస్థానం వద్ద.
		అలమూరు	178/4 1 178/4 2 178/4	0.14 0.01 0.16 0.32	3000/-		
		భట్లమగుటూరు	105/3 118/4	0.70 0.90 1.60	3000/-		
		భట్లమగుటూరు	81/2	5.31	3000/-		
3	శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానం, భట్లమగుటూరు	భట్ల మగుటూరు	211/6 212/3 215/5 216/2	0.90 0.00 0.71 1.48 3.09	3000/-	2024-25 నుండి 2026-27 వరకు (3సం.రం కాలము)	ది.06.05.2024 మధ్యాహ్నం గం.12.00 లకు శ్రీ కేశవ స్వామి వారి దేవస్థానం వద్ద.
		భట్లమగుటూరు	308/1	1.65	3000/-		
		భట్లమగుటూరు	310/4	0.40	3000/-		
		భట్లమగుటూరు	306	2.60	3000/-		

పాట షరతులు దేవస్థానం కార్యాలయం పనివేళలలో అడిగి తెలుసుకోవచ్చును. [illegible] పాల్గొనవలసినదిగా కోరడమైనది.

అలమూరు: ది.20.04.2024 — మేనేజర్